ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

● ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సాయిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్, జూలై 21 : ఉపాధ్యాయులు సమాజానికి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. చివ్వెంల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన తీకుళ్ల సాయిరెడ్డి సన్మాన సభను ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాన్ని మేల్కొల్పేది ఉపాధ్యాయుడే అని, సాయిరెడ్డి అటువంటి వృత్తిలో రాణించడం అభినందనీయమన్నారు. అనంతరం సాయిరెడ్డిని శాలువాలు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సైదారావు, వేణుగోపాల్ రావు, అచ్యుతరామశర్మ, సత్యనారాయణ, నాగిరెడ్డి, బెల్లంకొండ రామ్మూర్తి పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బుచ్చిబాబును సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు

నేరేడుచర్ల, జూలై 21 : మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా పంగ బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా మచ్చ సునీల్, ఉపాధ్యక్షులుగా రాపోలు సురేశ్, సందీప్ ఎన్నికయ్యారు. సమావేశంలో సంఘం జిల్లా సలహాదారుడు ఉద్దోజు శ్రీనివాసచారి, గౌరవాధ్యక్షుడు చందమల శ్రీరాములు, మాజీ అధ్యక్షుడు బాల స్వామి, ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్‌గా మార్చడం సరికాదు

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్లనాగరాజు

కొండమల్లేపల్లి :సమావేశంలో మాట్లాడుతున్న తాళ్ల నాగరాజు

కొండమల్లేపల్లి, జూలై 22 : అంగన్‌వాడీ కేంద్రాలను పే స్కూల్స్‌గా మార్చి ముడో తరగతి వరకు నిర్వహించాలని సర్కారు ప్రతిపాదించడం సరైంది కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కాంతి జూనియర్ కళాశాలలో ఆదివారం సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్లే స్కూల్‌గా మార్చి కేజీ నుంచి మూడో తరగతి వరకు విద్య అందించాలనే నిర్ణయం విద్యా రంగానికి తీవ్ర నష్టం చేసే చర్య అని అన్నారు. రేవంత్ సర్కార్ పేద, మధ్య తరగతి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షీప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయా లన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్ అధ్యక్షతన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఖమ్మంపాటి శంకర్ పాల్గొన్నారు.

సబ్ జైల్ సూపరింటెండెంట్‌గా విష్ణువర్ధన్‌రెడ్డి

విష్ణువర్ధన్‌రెడ్డి

మిర్యాలగూడ, జూలై 21: మిర్యాలగూడ సబ్ జైలు సూపరింటెండెంట్‌గా బుర్రి విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన లక్ష్మణ్‌బాబు చంచల్‌గూడకు బదిలీపై వెళ్లారు. కాగా చంచల్‌గూడ జైలులో పనిచేసిన విష్ణువర్ధన్‌రెడ్డి మిర్యాలగూడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, ఖైదీలకు మెరుగైన వసతులు కల్పించే విధంగతా చర్యలు చేపడ్తానని తెలిపారు. ఈ సందర్భంగా జైలు సిబ్బంది విష్ణువర్ధన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

నడిగూడెంలో గ్రామ పంచాయతీ బోర్లకు మరమ్మతులు

నడిగూడెం, జూలై 21: మండల కేంద్రంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూసేందుకు గానూ గ్రామంలో చెడిపోయి ఉన్న బోర్లకు ఆదివారం పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. వర్షాకాలంలో నీటిని అందించేందుకు బోర్లకు మరమ్మతులు చేపట్టినట్లు సిబ్బంది తెలిపారు.

PUBLIC NOTICE

All the general public are hereby informed that my client is intending to purchase the under mentioned schedule property from its owner and possessor by name Smt Rosie Sheena John, W/o. Denis John, R/o. H.No. 12-5-77, Vijayapuri, South Lalaguda, Secunderabad -500 007 by paying considerable amount as advance. If any third parties have got any claim or objection for the same, they can contact in the following Address with valid proof of their claims or objections within 7 days of this publication. Failing which my client shall proceed with the registration of sale deed and the claims and objections received after due date shall not be considered and treated to be invalid.

SCHEDULE OF THE PROPERTY

All that the Non Agriculture land bearing Sy.No. 69/ఆ/1/2 admeasuring Ac. 02-00 Gts, situated at Nagireddipally Revenue Village, Bhongir Mandal, Yadadri-Bhuvanagiri District and bounded by: North Vendor's Land in Sy.No. 71, South Land of Denis John, East: 100 Feet Road leading from Bhongir to Nalgonda, West: Vender's Land.

Sd/- **SHETTIGARI SREEKANTH,** M.A. LL.B., ADVOCATE,
Office: # 3-1-106, Santhosh Nagar, BHONGIR-508 116, YADADRI - BHUVANAGIRI DISTRICT
Cell: 9391099207

విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

● బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ వెంకన్న

చివ్వెంల, జూలై 21 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ జంపాల వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్య సంక్షోభంలో ఉందని పలు నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

PLOT FOR SALE

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327685

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

అధిక వర్షాలతో పంటలకు చేటు

● పంటచేలలో నీరు నిల్వ ఉంటే నష్టం
● రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
● చీడపీడలు ఆశించకుండా తగిన చర్యలు

తొండ గ్రామంలో పత్తి పంటలో నిలిచిన నీరు

తిరుమలగిరి, జూలై 21 : మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదవుతున్నది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు మెట్ట పంటలకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతులు జాగ్రత్తలు పాటించడం ద్వారా పంటలను సాధారణ స్థాయికి తీసుకొచ్చి అధిక దిగుబడులు సాధించవచ్చని వారు పేర్కొంటున్నారు.

వానకాలం సీజన్ ప్రారంభంలో వర్షాలు కురియడంతో చాలా మంది రైతులు మెట్ట పంటలు సాగు చేశారు. ఆ తర్వాత అడపాదడపా కురిసిన వర్షాలకు పత్తి చేలో కలుపు తీసి, ఎరువులు వేశారు. ముందుగా విత్తిన రైతులకు చెందిన పత్తి చేను ప్రస్తుతం పూత దశలో ఉండగా ఆలస్యంగా విత్తిన పత్తి 5-6 ఆకుల దశలో ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పత్తి చేలో నీరు నిల్వ ఉండి తేమ శాతం అధికంగా ఉన్నది. దానిని అలానే వదిలేస్తే నష్టం కలిగి ప్రమాదం ఉంది. అందుకే రైతులు సాధ్యమైనంత వరకు పంట చేలో కాల్వలు ఏర్పాటు చేసుకొని నీటిని బయటికి పంపాలి.

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- అధిక వర్షాలకు ఆకులు లేతాకు పచ్చ రంగుకు మారితే మొక్క వయసును బట్టి లీటరు నీటికి 10-20 గ్రాముల యూరియా లేదా 10గ్రా పొటాషియం నైట్రేట్ కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
- అధిక వర్షాల తర్వాత బ్యాక్టీరియా వల్ల ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంటుంది. దీని నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, ఒక గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ 10 లీటర్ల నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు మొక్కలపై పిచికారీ చేయాలి.
- నేలలో అధిక తేమ ఉన్నప్పుడు వేరుకుళ్లు(ఎండు) తెగులు ఆశించే ప్రమాదం ఉంది. దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లేదా 2 గ్రాముల కార్బండిజమ్ లీటరు నీటికి కలిపి తెగులు సోకిన మొక్కల మొదళ్లు తడిసేలా పిచికారీ చేయాలి.
- రసం పీల్చే పచ్చదోమ, పేనుబంక, తెల్లదోమ, తామర పురుగులు పత్తి పంటను ఆశించే ప్రమాదం ఉంది. పత్తి మొక్కలు 30 నుంచి 45 రోజుల దశలో మోనోక్రోటోఫాస్ 1.4 నిష్పత్తిలో నీటిలో కలిపి, ఇమిడాక్లోప్రిడ్ 1.10 నిష్పత్తిలో నీటిలో కలిపి కాండానికి మందు పూత వేయాలి

పెసర పంటలో ...

పెసర పంట ప్రస్తుతం పూత దశలో ఉంది. చేలలో నీరు నిల్వ ఉంటే కాల్వల ద్వారా బయటికి పంపాలి. నేలలో అధిక తేమ ఉంటే వేర్ల నుంచి పోషకాల లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి. ప్రస్తుత వాతావరణంలో పొగాకు లద్దెపురు ఉధృతి పెరిగే ప్రమాదం ఉంటుంది. దీని నివారణకు నోవాల్యూరాన్ ఒక మి.లీ లేదా థయోడికార్బ్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పెసరలో మరూకా మచ్చల పురుగు ఆశిస్తే థయోడికార్ ఒక గ్రాము లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ లేదా 0.3 మి.లీ క్లోరాంత్ర నీలిప్రోల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్న చేలో..

ప్రస్తుతం మొక్కజొన్న 20 రోజుల నుంచి కండె గట్టిపడే దశలో ఉంది. మొక్కచొన్న అధిక తేమను తట్టుకోలేదు. కాబట్టి నీరు నిల్వ ఉంటే సాధ్యమైనంత త్వరగా నీటిని తీసివేసి అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించవచ్చు.

మొక్క జొన్నకు ఎకరాకు 25 కిలోల నత్రజని, 10 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులు వేయాలి. ప్రస్తుతం మోకాళ్ల ఎత్తు దశలో ఉన్న మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు ఆశించే ప్రమాదం ఉంది. దాని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు సుడుల్లో వేయాలి. చేలో కత్తెర పురుగును గమనిస్తే నివారణకు స్పైనోసాడ్ 0.3 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంబోయేట్ 0.4 గ్రాములు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 0.3 మి.లీ లేదా స్పైనోటోరామ్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మొక్కల సుడుల్లో పడేలా పిచికారీ చేయాలి.

తగిన జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు

అధిక వర్షపాతం నమోదవుతున్న ప్రస్తుత తరుణంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే పంటలను కాపాడుకొని అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంది. ఆగస్టు, సెప్టెంబర్ వరకు మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితుల్లో చేలల్లో నీరు నిలువ ఉండరాదు. వర్షం కురిసిన వెంటనే నీరు బయటికి పోయేలా కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. చీడపీడలు ఆశించకుండా జాగ్రత్తలు తీకోవాలి.

-ఏఓ వెంకటేశ్వర్లు తిరుమలగిరి

అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్ల పట్టివేత

పోలీసులు పట్టుకున్న గుట్కా ప్యాకెట్లు చూపుతున్న ఎస్ఐ రామాంజనేయులు

మఠంపల్లి, జూలై 21 : ఆంధ్రా ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. నేరేడుచర్లకు చెందిన షేక్ నజీర్ పిడుగురాళ్ల నుంచి బైక్‌పై రూ.50వేల విలువైన నిషేధిత గుట్కాలను తీసుకొస్తుండగా జాన్‌పహాడ్ బైపాస్ రోడ్డులో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గుట్కాలు, సారాయి, గంజాయి వంటివి తరలించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమందరాజు, ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల, జూలై 21 : నేరేడుచర్ల పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని మల్లికార్జున రైస్‌మిల్లు సమీపంలోని వెంచర్లల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్ఐ రవీందర్‌నాయక్ దాడులు నిర్వహించారు. ఆ సమయంలో గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నల్లగొండ జిల్లాలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పని చేయడానికి వచ్చిన బీహార్‌కు చెందిన రాంచంద్ర మహార్(46), ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సునిల్ ప్రసాద్(20), మేళ్లచెరువు మండలంలోని హేమ్లా తండాకు చెందిన ధరావత్ ముఖేశ్(28), పాలకవీడు మండలంలోని మీగడంపాడు తండాకు చెందిన మాళోతు సంతోశ్(22), మఠంపల్లి మండలంలోని మచ్చా తండాకు చెందిన రూపావత్ సాయికుమార్(19)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఎస్ఐతో పాటు ఏఎస్ఐ సైదులు, సిబ్బందిని సీఐ అభినందించారు.

ఆటోను ఢీ కొన్న బైక్.. ఇరువురికి గాయాలు

నిడమనూరు, జూలై 21 : మూలమలుపు వద్ద ఆటోను బైక్ ఢీ కొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన నర్సింహుల గూడెం సమీపంలోని నారెళ్ల గూడ మేజర్ కాల్వ పక్కన పార్వతీపురం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. మిర్యాలగూడ శాంతినగర్ కు చెందిన నాగార్జునపు పాపా చారి, నర్సింహాచారి నాగార్జునసాగర్ కు వెళ్లేందుకు బైక్ పై బయల్దేరారు. మదారి గూడెం కు చెందిన ఆటో పార్వతీపురం వెళ్లేందుకు క్రాస్ రోడ్డు వద్ద బైక్ ప్రమాదవశాత్తు ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రమాదంలో బైక్ నడుపుతున్న పాపాచారి తలకు తీవ్ర గాయాలవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బైక్ పై వెనకాల కూర్చున్న నర్సింహాచారి కి స్వల్పగాయాలు కావడంతో 108లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు.

శివప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అర్వపల్లి, జూలై 21 :మండలంలోని జాజిరెడ్డిగూడెం జడ్పీహెచ్ ఎస్‌లో 1988-89 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మోత్కూరి శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి మిత్రులు ఆదివారం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.27వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యోగాచార్య, పగిళ్ల సైదులు, ధర్మారావు, వెంకన్న, నాగరాజు, సోమయ్య, శ్రీనివాస్, వెంకట్, వెంకటేశ్వర్లు, హరిబాబు, వీరయ్య, రవీందర్, అర్చకులు మోత్కూరి రాజుశర్మ, వెంకన్న శర్మ పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి : ఏఓ

నేరేడుచర్ల/మద్దిరాల, జూలై 21 : కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులు రైతు బీమా కోసం అగస్టు-5 లోపు దరఖాస్తు చేసుకోవాలని నేరేడుచర్ల, మద్దిరాల మండల వ్యవసాయ అధికారులు జావిద్, వికాస్‌పాటిల్ సూచించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జూన్ 28 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయసున్న రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జత చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో రైతుబీమాలో నమోదు చేసుకొన్న రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

ప్రజావాణికి అధికారులు హాజరుకావాలి : తాసీల్దార్

నూతనకల్, జూలై 21 : నేడు మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని తాసీల్దార్ శ్రీనువాస్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. మండల ప్రజలు వారి సమస్యలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందించాలని పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగి మృతికి చైర్‌పర్సన్ సంతాపం

బొడ్రాయిబజార్, జూలై 21 : సూర్యాపేట మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న కొప్పుల అశోక్ శనివారం రాత్రి మృతి చెందాడు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ఆదివారం ఉదయం అశోక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి తక్షణ సాయంగా రూ. 20వేలను అందించారు. ఆమె వెంట హెల్త్ అసిస్టెంట్ మస్కాపురం సురేషన్, శివప్రసాద్ ఉన్నారు.

చోరీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న నగలను చూపుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ రాము

కోదాడ రూరల్, జూలై21: చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని కోదాడ పట్టణ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం, మామకన్ను గ్రామానికి చెందిన సయ్యద్ అల్తాఫ్ కొంత కాలంగా కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీసుస్టేషన్ పరిధిలో ఆరు ఇండ్లల్లో, కోదాడ పట్టణంలోని మూడు ఇండ్లల్లో చోరీకి పాల్పడ్డాడు. తాను దొంగిలించిన నగలను అమ్మేందుకు ఆదివారం కోదాడలోని గోల్డ్‌షాపు బజారుకు వచ్చాడు. అక్కడే వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు అతడిని అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ.8.35 లక్షల విలువైన 99 గ్రాముల బంగారు నగలు, 1.4 కేజీ వెండిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న సీఐ టి.రాము, ఎస్ఐలు ఏ.రంజిత్, వి. మల్లేశ్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

బోనాలు, గంపలతో గంగమ్మ ఆలయానికి తరలి వెళ్తున్న భక్తులు

ఘనంగా గంగమ్మ జాతర

చింతలపాలెం, జూలై 21: మండల కేంద్రంలో ఆదివారం గంగమ్మ జాతరను ఘనంగా జరుపుకొన్నారు. భక్తులు ప్రభ బండ్లతో, మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉండ్రుగొండలో సుదర్శన హోమం

చివ్వెంల, జూలై 21 : మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం సుదర్శన, లక్ష్మీనారసింహ హోమం నిర్వహించారు. కిరణ్‌కుమారాచార్యులు, ఆలయ పూజారి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సకల ఔషధ నిధి ప్రకృతి

● సర్వ రోగాలకు ఆయుర్వేదంతో చికిత్స సాధ్యమే
● ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ రామచందర్ రావు, డాక్టర్ పద్మ

సదస్సు అనంతరం మాట్లాడుతున్న రామచందర్‌రావు

రామగిరి, జూలై 21: సలక ఔషధాల నిధి ప్రకృతి అని..దాన్ని పరిరక్షించుకుని సహజ సిద్ధమైన ఆయుర్వేద ఔషధాలను ఉపయోగించడంతో ఎన్నో రకాల దీర్ఘ, స్వల్పకాలిక వ్యాధులను నయం చేయవచ్చునని సిద్ధార్థ యోగా విద్యాలయం, రామచంద్ర ప్రకృతి వైద్య నిలయం ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ కే.వై రామచందర్‌రావు సూచించారు. నల్లగొండలోని చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ-సిద్ధార్థ యోగా విద్యానిలయం సంయుక్తంగా 'ప్రకృతి జీవన విజ్ఞానం-ఆరోగ్య సదస్సు'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రకృతిపై అవగాహన ఉంటే స్వల్ప, దీర్ఘకాలిక సమస్యలను ప్రకృతిలో లభించే ఫలాలు, గింజలు, ఆకులను ఉపయోగించుకొని సైతం వ్యాధులను దూరం చేసుకోవచ్చన్నారు. కొన్ని దశాబ్దాలుగా సిద్ధార్థ యోగా విద్యాలయం, రామచంద్ర ప్రకృతి ఆశ్రమాల ద్వారా లక్షల మందికి పైగా నేచురల్ లైఫ్ సైన్స్ పై అవగాహన కల్పిస్తూ బీపీ, షుగర్, థైరాయిడ్, పీసీఓడీ వంటి అనేక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స ద్వారా నయం చేశామన్నారు. డాక్టర్ పద్మ మాట్లాడుతూ రోజువారిగా తీసుకునే ఆహారం, ఇతర నియమాలపై అవగాహన కల్పించి స్ఫూర్తి నింపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కోసమే ఆరోగ్య సదస్సు ఏర్పాటు చేశామన్నారు. సదస్సులో 1200మందికి పైగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రముఖులు, టీచర్స్ పాల్గొన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఐబీసీ చానెల్ ఎండీ ఏచూరి శైలజ, బొమ్మపాల గిరిబాబు, ఎండీ అజీజ్, ముక్కముల నర్సింహ, గిరధర్, నాగమణిరెడ్డి, రమణ, పజ్జూరి రవీందర్‌రెడ్డి, పర్యావరణ వేత్త మిట్టపల్లి సురేశ్‌గుప్తా, జీవీ రావు పాల్గొన్నారు.

పురస్కారాలు

అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరం పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపిక అందజేసి శాలువాలతో సత్కారించారు. అలాగే 27 మంది ప్రధానోపాధ్యాయులు, 75మంది విద్యార్థులను సత్కారించి సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ కత్తుల అరుంధతి, గున్నా రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ సాహితీఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఎన్నిక

గోవర్ధన్, హసేనా

రామగిరి, జూలై 21: తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కొత్త కమిటిని ఆదివారం నల్లగొండలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుకుడాల గోవర్ధన